క్లుప్తంగా

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాస్

గురజాల : వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టినట్లు నగర పంచాయతీ కమిషనర్ ఎ మోహన్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని వార్డుల్లో మరమ్మతులకు గురైన బోర్లును గుర్తించి వాటిని మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వేసవి కాలంలో నగర పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నగర పంచాయతీ చైర్ పర్సన్ పోలు పవన్మయి వీరారెడ్డి ఆధ్వర్యంలో 20కి పైగా బోర్లును మరమ్మతులు చేసినట్లు తెలిపారు. నీటి ఎద్దడి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

సాగర్‌మాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు



విజయపురిసౌత్: స్థానిక సాగర్‌మాత ఆలయంలో నూతన సంవత్సర వేడుకలు విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్‌బాలసాగర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి సందేశమిస్తూ మోసకరం, దుష్టవాంఛలతో కూడిన పాత జీవితాన్ని వదిలివేయాలన్నారు. సత్యమైన నీతిని, పరిశుద్ధతను కలిగి దేవుని పోలికగా సృజింపబడిన కొత్త స్వభావమును కలిగి ఉండాలన్నారు. ముందుగా ఆలయంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యబలిపూజా కార్యక్రమంలో ఫాదర్ జోసఫ్ తంబి, సిస్టర్స్ అఖిల, అన్నమేరి, అన్నామరియ, చార్లెస్, ఆలయ కమిటీ సభ్యులు దుగ్గెంపూడి ఇన్నారెడ్డి, మాలపాటి మరియదాసు, మాదాసు జోషి, కొండవాటి శౌరిరాజు, బొంతిన శౌరిబాబు, వలంటీర్లు కట్టా రాజు, బేతంపూడి చందు, గుర్రం నాగరాజు, విజయ్, భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి

దాచేపల్లి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గామాలపాడు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేన్నరేళ్లపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో 95 శాతం నెరవేర్చారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలతోపాటు, ప్రజల అవసరాలకనుగుణంగా ఇచ్చిన హామీలు కూడా ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు ప్రధాన లక్ష్యంగా భావించి రాష్ట్రంలో పరిపాలన కొనసాగుతోందన్నారు. ప్రజారంజక పాలన పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. పార్టీ, నామినేటెడ్, చట్ట సభల్లో బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతోందన్నారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



మాచర్ల: రాష్ట్ర వైఎస్సార్ సీపీ యువజనశాఖ కార్యవర్గ సభ్యులు మార్తాల ఉమామహేశ్వర రెడ్డి, రెంటచింతల నాయకుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధానకార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు ఆవిష్కరించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మార్తాల ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

పండగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ



25వ వార్డులో పింఛన్‌లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్



నూతన పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ బూడిద శ్రీను, జెడ్పీటీసీ మల్లుస్వామి, సుజాత కోటిరెడ్డి



కామేపల్లిలో పింఛన్ పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పింఛన్లు అందిస్తున్న పట్టణ కన్వీనర్ అన్నారావు, కౌన్సిలర్ అనిల్‌కుమార్



దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆయా వార్డుల కౌన్సిలర్లు

- పెంచిన, నూతన పింఛన్లు పంపిణీ చేసిన వలంటీర్లు, పార్టీ నేతలు
- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు



ఒప్పిచర్లలో పింఛన్ల పంపిణీ చేస్తున్న నరేంద్ర



పేటసన్నెగండ్లలో పింఛన్ల పంపిణీ చేస్తున్న సుబ్రమణ్యం



24వ వార్డులో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

కారెంపూడి: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ పింఛన్ కానుకల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. నూతన సంవత్సరం ప్రారంభ తేదీ కూడా కావడంతో కొత్త ఏడాదిలో పెంచిన పింఛన్లు అందుకుంటూ పింఛన్‌దారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. వేకువ జాము నుంచే పింఛన్‌దారుల ఇళ్లకు వెళ్లి వలంటీర్లు పింఛన్‌ల పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఎంపీపీ శారదా శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీలతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. పేటసన్నెగండ్లలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, మాచర్ల ఏడుకొండలు, వెన్నపూసల బుల్లెబ్బాయి, ఒప్పిచర్లలో ఎస్టీ సెల్ నాయకుడు పాలకీర్తి నరేంద్ర, కారెంపూడిలో మండల యూత్ అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి తదితరులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీతో నూతన ఒరవడి

పిడుగురాళ్ల: పింఛన్లల పంపిణీతో నూతన సంవత్సరం ఒరవడి నెలకొంది. ఏ గల్లి చూసినా.. ఈ వీధి చూసినా సాయంత్రం వేళ పింఛన్ల పంపిణీతో కళకళాడిపోయింది. నూతన సంవత్సర వేడుకలేమో కానీ పింఛన్ పంపిణీతో వీధులన్ని అవ్వాతాతల చిరునవ్వుతో నిండిపోయి పెంచిన పింఛన్‌ఆనందంగా స్వీకరిస్తూ నా పెద్దకొడుకు జగనయ్య మళ్లీ సీఎం కావాలని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, 25వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్‌షేక్ జైలాబ్దిన్‌లు పింఛన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేస్తుంటే అవ్వాతాతల చిరునవ్వు చూస్తుంటే మా మనస్సు ఆనందంతో నిండిపోయిందని, సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆ చిరునవ్వు కోసమే ఎంతో పరితపించి అవ్వాతాతలకు పింఛన్ పెంచి రూ. 2750ల నగదు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టణంలోని 17 సచివాలయ పరిధిలోను, 33వ వార్డుల్లో వార్డు కౌన్సిలర్లు, కన్వీనర్ల వలంటీర్లు చేతుల మీదుగా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ అన్నెం పద్మావతి, బంగారురెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, 13వ సచివాలయ కన్వీనర్ కుందుర్తి గురవాచారి, 14వ వార్డు సచివాలయ కన్వీనర్ వెన్నా శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, సాంబయ్య, కొలుకులపల్లి బుల్లి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం వైఎస్ జగన్

మాచర్ల రూరల్: ఇచ్చిన మాట ప్రకారం అవ్వ, తాతలకు వితంతులు, వికలాంగులకు పింఛన్‌ను పెంచుకుంటూ పోతుండటమే కాకుండా అర్హతే ప్రమాణంగా పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీదేనని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్సార్ సంక్షేమ కానుకను వృద్ధులకు, వితంతువులకు పింఛన్‌ను అందజేసి మాట్లాడారు. రూ. 2750లను 1వ తేదీనా ఇంటికి వచ్చి తలుపు తట్టి అందించే కార్యక్రమాన్ని దేశంలో ఎక్కడా లేదని, ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మండలంలో నూతనంగా 218 పెన్షన్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మండ్లి పెదమల్లుస్వామి, మండల ఉపాధ్యక్షుడు పోతురెడ్డి సుజాత కోటిరెడ్డి, జిల్లా గొర్రె పెంపకం దారుల చైర్మన్ బూడిద సైదులు, ఈఓపీఆర్‌డి కోటేశ్వరరావు, సర్పంచ్ నోముల కృష్ణ, జింకల వెంకటేశ్వర్లు ఉన్నారు.

గ్రామాల్లో పింఛన్ పంపిణీ

పిడుగురాళ్ల రూరల్: నూతన సంవత్సరంలో పింఛన్ పంపిణీతో అవ్వాతాతల నోములో చిరునవ్వు చూడాలనే లక్ష్యం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు. మండలంలో గ్రామాల్లో పింఛన్ పెంపు, నూతన పింఛన్ పంపిణీతో గ్రామంలోని పురవీధుల్లో ఒక పండుగ వాతావరణం తలపించింది. మండలంలో వృద్ధాప్య, ఒంటరి మహిళలు, వికలాంగులు, వితంతువులు, కళాకారులు, నేతన్నలు, మచ్చికారులు, చర్మకారుల పింఛన్లు 8,750 ఉండగా మళ్లీ అదనంగా కొత్త పింఛన్లు 291 పలు గ్రామాలకు మంజూరు అయ్యాయి. ఈ పింఛన్లను ఆదివారం వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, సచివాలయ ఇన్‌చార్జిలు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి అవ్వాతాతలకు, పింఛన్ దారులకు అందజేశారు.

అవ్వాతాతల మోములో వెల్లివిరిసిన ఆనందం

గురజాల : అవ్వాతాతల మోహంలో ఆనందం వెల్లివిరుస్తోందని పట్టణ కన్వీనర్ కుక్కమూడి అన్నారావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలో ఆదివారం ఉదయం వెకువ జాము నుంచే పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అన్నారావు మాట్లాడుతూ నిన్నటి వరకు రూ.2500 ఇస్తున్న పింఛన్ ఈ నెల నుంచి రూ. 2750 పెంచి అందించడం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా ప్రతి ఒక్కటి నెరవేర్చుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పింఛన్లు తొలగిస్తున్నారని లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాటిని ఎవరూ నమ్మవద్దని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కుక్కమూడి అనిల్‌కుమార్, కత్తి రమాదేవి రవిబాబు, వలంటీర్లు పాల్గొన్నారు.

హర్షం వ్యక్తం చేసిన పింఛన్ దారులు

మాచర్ల: రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన సామాజిక పింఛన్‌ను ఆయా వర్గాలకు ఆదివారం తెల్లవారుజామున నుంచే వలంటీర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పింఛన్‌దారులకు రూ. 2750ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు పెన్షన్‌దారులు ఆనందం వ్యక్తం చేశారు.

పింఛన్ల పంపిణీతో ఆనందోత్సాహం



వృద్ధురాలికి నూతన పింఛన్ అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దుర్గి: నూతన సంవత్సర వేళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వతాతలకు పెంచిన పింఛన్ మండలంలో పండుగ వాతావరణంలో పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం నుంచి మండలంలోని సచివాలయం పరిధిలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు కలిసి లబ్ధిదారులకు పెంచిన పింఛన్ రూ. 250తో కలిపి మొత్తం రూ. 2750లను పంపిణీ చేశారు. పింఛన్ అందుకున్న వృద్ధులు మహిళలు, ఒంటరి మహిళలు, మొదలగు లబ్ధిదారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఎంపీపీ యేచూరి సాయి శంకర్, ఎంపీటీసి పసుపులేటి వెంకటరామయ్య, వైస్ సర్పంచ్ గొంది నాసరయ్య, ఎస్ఎంసి చైర్మన్ కట్టబోయిన రవి, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

కారెంపూడిలో...



పింఛన్ అందిస్తున్న అల్లయ్య, పార్టీనేతలు

కారెంపూడి: పేదలకు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందించే విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపుతున్న శ్రద్ధ అపూర్వమని కారెంపూడి గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య చెప్పారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి కారెంపూడిలో ఆదివారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదల అవసరాలను గుర్తించి వారి జీవనానికి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ఒకటో తేదీనే ప్రభుత్వం టంఛన్‌గా పింఛన్లు అందిస్తోందన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకటరామిరెడ్డి

మాచర్ల : నూతన సంవత్సరం సందర్భంగా పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, వారి తండ్రి వెంకటేశ్వరరెడ్డికి ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముందుగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాతమాచర్లలోని నగరేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మారం వాసు, శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, రంగా చెన్నయ్య, జిల్లా కార్యదర్శి శ్రీనివాసశర్మ, నల్ల వెంకటరెడ్డి, జూలకంటి వీరారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నియోజకవర్గానికి చెందిన వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, వివిధశాఖల అధికారులు, ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యే పీఆర్కే, ఆయన సోదరుడు పీవీఆర్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పార్టీ నాయకులు పీఆర్కే, పీవీఆర్‌లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఆయా మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు భారీస్థాయిలో తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్‌లు కట్ చేయించారు. రెంటచింతల, దుర్గి, వెల్దుర్తి, కారంపూడి మండలాల నాయకులు ఎమ్మెల్యే పీఆర్కేకు పూలబొకేలు, గజమాలలు, పూలదండలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.

నూతన సంవత్సర వేడుకలు ...

గామాలపాడులో ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి క్యాంపుకార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్సీ జంగా కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, జి.వెంకటకోటయ్య, ఎంపీపీ కటకం జయశ్రీబ్రహ్మానాయుడు, మార్కెట్ యార్డు చైర్మన్ గొట్టిముక్కల హనిమిరెడ్డి, మాజీ ఎంపీపీ కె.సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, కె.విజయకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కందుల జాను, అబ్దుల్ సత్తార్, నగర పంచాయతీ చైర్మన్ షేక్ ఖాదర్‌బాషా, కార్మిక విభాగం పార్లమెంట్ అధ్యక్షుడు జి.వేదమణి, ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

గురజాల : నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఆనందంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు ప్రజలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరం వేడుకల్లో కేక్ కటింగ్‌లు, బాణాసంచా మోతలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. రంగులతో లోగిళ్లు ముందు పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలను పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి వారి కార్యాలయాల్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని , ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని స్వగ్రామమైన గామాలపాడులో, నర్సరావుపేట కార్యాలయంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు...

మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

కానుక మాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



దివ్యపూజా బలిని సమర్పిస్తున్న ఫాదర్లు



పాల్గొన్న భక్తులు

రెంటచింతల: ఎన్నో ఆశలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరానికి కోటి ఆశలతో స్వాగతం పలుకుతూ చెదరని సంకల్పాలు తీసుకుని పరిపూర్ణమైన ఆనందంతో జీవించాలని మల్లేపల్లి విచారణ గురువులు రెవ. ఫాదర్ హృదయ్ అన్నారు. శనివారం అర్ధరాత్రి స్థానిక కానుక మాత చర్చి ఆవరణలో నిర్వహించిన పవిత్ర దివ్య పూజా బలిలో ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడారు. 2023వ సంవత్సరం దేవుని పేరిట ఆయన నామమును స్తుతిస్తూ ఏ పని తలపెట్టినా విజయవంతమౌతుందన్నారు. ప్రతి జనవరి 1వ తేదీన ప్రపంచంలోని ప్రతి కథోలికులు మరియతల్లి దివ్య మాతృత్వ మహోత్సవమును ఏసు నామకరణ మహోత్సవాన్ని కొనియాడుతుంటారు. మనం కూడా మరియతల్లి చూపిన బాటలో నడిచి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలన్నారు. అర్ధరాత్రి 12గం''ల సమయంలో గంటలు కొడుతూ గ్లోరియా పాడుతూ ఘనంగా ప్రభువును స్తుతిస్తూ భారీగా బాణాసంచా కాలుస్తూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం ఈ దివ్యబలిపూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు కేక్‌లు, క్యాలండర్లను పంపిణీ చేశారు. ఈ పూజా బలిలో కానుక మాత విచారణ గురువులు రెవ. ఫాదర్ ఏరువ లూర్దు మర్రెడ్డి, సాగర్‌మాత జూనియర్, విజ్‌డమ్ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ రెవ. ఫాదర్ కొనణం ఎలీషా రాజు, డీకన్ బ్రదర్ ఆర్ అనిల్‌కుమార్, కన్నె స్త్రీలు, చర్చి పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు, చర్చిలు

మాచర్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆయా చర్చిలలో శని, ఆదివారాల్లో ప్రత్యేక ప్రార్థనలు, ప్రేమ విందు కార్యక్రమాలు నిర్వహించారు. కేసీపీ వెళ్లే రహదారిలోని నిత్య సహాయ మాత ఆర్‌సిఎం చర్చిలో పాస్టర్ కొమ్మారెడ్డి రాయపరెడ్డి, సంఘసభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతన సంవత్సర వేడుకలు జరిపారు. ఆంధ్రా ఇవాంజిలికల్ లూథరన్‌చర్చిలో నూతన సంవత్సర వేడుకలను జిల్లా పశ్చిమ సినడ్ బిషప్ చాట్ల బిజయ్య, చర్చి పాస్టర్ రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది క్రైస్తవులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పట్టణంలోని తెలుగు బాప్టిస్టు చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో చర్చి సభ్యులు మాచర్ల జాన్, వాసు, ఇస్రాయేలు, బొల్లెద్దుల జాషువా, సంసోన్, సత్యం ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి.

సంక్షేమ పాలనవైపే ప్రజల మొగ్గు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం పిడుగురాళ్ల పట్టణంలోని వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కిక్కిరిసిపోయింది. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి వైఎస్సార్ సీపీ నాయకులు గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల పట్టణం, మండలం, మాచవరం మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన నేతలు అధికారులు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు కూడా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సేవలు అందించటంతో రాజీపడకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, నూతన సంవత్సరం సంవత్సరానికి పురష్కరించుకుని రూ. 2500 ఉన్న పింఛన్‌ను రూ. 2750 పెంచి నేరు పింఛన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వార్డు కౌన్సిలర్లు, వార్డు కన్వీనరులు అందరు కలిసి వెళ్లి అందించడం జరిగిందన్నారు. ఈ నూతన సంవత్సరంలో నియోజకవర్గంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

పిడుగురాళ్లలో..

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాచవరం మండలం వైస్ ఎంపీపీ, మాచవరం మండలం వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి చింతలపల్లి పెద సైదా తన అనుచర బృందంతో ఆదివారం తెల్లవారుజామునే కడపలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పెద దర్గ(అమీర్ పీర్ దర్గా)కు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది ముఖ్యమంత్రి కావాలని, అలాగే గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కూడా రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు, అధికారులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90100 01840 (పిడుగురాళ్ళ)
97053 46588 (మాచర్ల)
Office mail : sakshigntadvt@gmail.com